PRGI No. APTEL/2010/31893

# కొత్తస్వరం

తెలుగు దిన పత్రిక

శనివారం
జూన్ 6, 2026

AP & TG

సంపుటి : 16 (Vallume : 16)
| సంచిక : 2 (Issue: 2) |
పేజీలు : 4 (Pages : 4) |
వెల : రూ 2.00/-
(Rs : 2.00/-)



# రాష్ట్రంలో 50% గ్రీన్ కవర్ లక్ష్యం

## పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ భాగస్వాములు కావాలి: సీఎం చంద్రబాబు

ఏయూను నెట్ జీరో క్యాంపస్‌గా తీర్చిదిద్దాలని ఆదేశం

విశాఖలో కాలుష్య నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్క నాటిన సీఎం

ఐదున్నర కిలోమీటర్ల సైకిల్ ర్యాలీతో పర్యావరణ సందేశం

2



రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ సాధనే లక్ష్యంగా ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ చేపట్టిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటీలో మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఏయూను నెట్ జీరో క్యాంపస్‌గా, బయోడైవర్సిటీ పార్క్‌గా తీర్చిదిద్దాలని ఆదేశించిన సీఎం, గ్రీనరీని 25 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని సూచించారు. విశాఖ నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడతామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 2.5 కోట్ల సీడ్ బాల్స్ పంపిణీతో పచ్చదనం విస్తరణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఐదున్నర కిలోమీటర్ల సైకిల్ ర్యాలీలో పాల్గొని పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యకర జీవన విధానంపై ప్రజలకు సందేశం ఇచ్చారు.

- కొత్తస్వరం, విశాఖపట్నం






## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం


ఆదోనికి చెందిన వ్యాపారి కుటుంబం దుర్మరణం

గజేశ్వర్ రెడ్డి, భార్య, కుమార్తె మృతి

విషాదంలో మునిగిన ఆదోని.. బంద్ పాటించిన వ్యాపారులు




2



## యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు సుప్రీంకోర్టులో చుక్కెదురు

బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన సర్వోన్నత న్యాయస్థానం

పాక్ గూఢచర్యం ఆరోపణల కేసులో ఉపశమనం లభించలేదు

జ్యుడీషియల్ కస్టడీలోనే కొనసాగనున్న యూట్యూబర్

2

## పచ్చదనం పెంపే భవిష్యత్‌కు భరోసా

బనగానపల్లె బైపాస్ వెంట మొక్కలు నాటిన ఎమ్మెల్యే

ప్రతి కుటుంబం ఇంటికో మొక్క నాటాలని పిలుపు

ప్లాస్టిక్ నియంత్రణలో బనగానపల్లె ఆదర్శం



2

## 'ఒక్క చుక్క నీటినీ వదులుకోం'

ఏపీతో చర్చలు కొనసాగుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

పాలమూరు, డిండి ప్రాజెక్టులకే తొలి ప్రాధాన్యత

బీఆర్ఎస్ పాలనలో పాలమూరు నిర్లక్ష్యానికి గురైందని విమర్శ

**మహబూబ్‌నగర్, జూన్ 5 (కొత్తస్వరం) :** కృష్ణా, గోదావరి జలాల పంపకాల అంశంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చలు కొనసాగుతున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే తెలంగాణకు చట్టబద్ధంగా దక్కాల్సిన వాటాలో ఒక్క చుక్క నీటిని కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాలమూరు ప్రాజెక్టు సందర్శన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఏపీతో నెలకొన్న జల వివాదాల పరిష్కారానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న సీఎం, త్వరలోనే తెలంగాణ ప్రజలకు శుభవార్త అందిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. 'పంచాయతీ' కంటే 'పరిష్కారం' ముఖ్యమనే దృక్పథంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. పాలమూరు, డిండి పెండింగ్ ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు లభించిన తర్వాతే మిగతా అంశాలపై చర్చలు ముందుకు సాగుతాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. పదేళ్ల పాలనలో పాలమూరు జిల్లా తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, భూసేకరణ పనులను కూడా పూర్తిస్థాయిలో చేపట్టకపోవడంతో ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించలేకపోయారని ఆరోపించారు. కష్టకాలంలో తమకు అండగా నిలిచిన పాలమూరు ప్రజలకు న్యాయం చేయడం తమ బాధ్యత అని పేర్కొన్న సీఎం, వలసల జిల్లాగా పేరుగాంచిన పాలమూరును సస్యశ్యామలం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పాలమూరు ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటున్నట్లు హామీ ఇచ్చారు.



మహిళలు, చిన్నారులతో కలిసి విత్తన బంతులు తయారు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



# 2.5 కోట్ల సీడ్ బాల్స్ తయారీకి శ్రీకారం

రాష్ట్రవ్యాప్తంగా 300 కేంద్రాల్లో భారీ కార్యక్రమం

డ్రోన్ల ద్వారా కొండ ప్రాంతాల్లో విత్తనాల వెద జల్లింపు

ప్రతి ఎకో పార్కులో యోగా హాల్ ఏర్పాటు చేయాలని ఆదేశం

కొండపల్లి కళాకారులకు ఫుడ్ బ్యాంక్ హామీ

రాష్ట్రంలో పచ్చదనాన్ని మరింత విస్తరించే లక్ష్యంతో 2.5 కోట్ల సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మూలపాడు బటర్‌ఫ్లై పార్కులో మహిళలు, విద్యార్థులు, చిన్నారులతో కలిసి స్వయంగా విత్తన బంతులు తయారు చేసిన ఆయన, రాష్ట్రవ్యాప్తంగా 300 కేంద్రాల్లో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జూన్ 15 నాటికి లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన పవన్ కళ్యాణ్, అనంతరం డ్రోన్ల ద్వారా కొండ ప్రాంతాల్లో విత్తనాల వెదజల్లింపు ప్రక్రియను పరిశీలించారు. వన సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొంటూ భవిష్యత్ తరాలకు పచ్చని పర్యావరణాన్ని అందించడం అందరి బాధ్యత అని అన్నారు. ఇదే సందర్భంగా ప్రతి ఎకో టూరిజం పార్కులో యోగా హాల్ ఏర్పాటు చేయాలని ఆదేశించగా, కొండపల్లి కళాకారులకు ఫుడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి అవసరమైన చెక్క అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు.

- కొత్తస్వరం, విజయవాడ





2



## వైఎస్ షర్మిలకు రాజ్యసభ ఛాన్స్ మిస్

కర్ణాటక కాంగ్రెస్ జాబితాలో చోటు దక్కలేదు

ముగ్గురు అభ్యర్థులను ప్రకటించిన అధిష్ఠానం

షర్మిల అనుచరుల్లో నిరాశ

2



## రేవంత్ దిష్టిబొమ్మ దహనం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు

తిమ్మాపేటలో సీఎం పర్యటనకు వ్యతిరేకంగా నిరసనలు

'పాలమూరును కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది' అంటూ ఆందోళన

ముందస్తు అరెస్టులపై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

2

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

మంత్రి కొలుసు పార్థసారథి చేతుల మీదుగా మొక్కల నాటకం

ప్రకృతిని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత

ఒక్కొక్కరు కనీసం ఒక మొక్కను నాటాలని పిలుపు

పచ్చదనమే భావితరాలకు అమూల్యమైన సంపద

హరితాంధ్ర సాధనకు ప్రజలందరి సహకారం అవసరం

2



# రాష్ట్రంలో 50% గ్రీన్ కవర్ లక్ష్యం

**విశాఖపట్నం, జూన్ 5 (కొత్తస్వరం) :**
రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు తెలిపారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ప్రకృతి పరిరక్షణ బాధ్యతను స్వీకరించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆంధ్ర యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మొక్కనాటి పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా నిలిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుతం ఏయూ క్యాంపస్‌లో ఉన్న 25 శాతం గ్రీనరీని 50 శాతానికి పెంచేలా చర్యలు చేపట్టాలని విశ్వవిద్యాలయ అధికారులను ఆదేశించారు. స్వచ్ఛత, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణలో ఏయూ ఆదర్శంగా నిలవాలని, నెట్ జీరో క్యాంపస్‌గా అభివృద్ధి చెందాలని సూచించారు. ఖాళీ ప్రదేశాల్లో విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు భవనాలపై సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేసి విద్యుత్ అవసరాలను స్వయం సమృద్ధిగా తీర్చుకోవాలని చెప్పారు. క్యాంపస్‌ను బయోడైవర్సిటీ పార్కుగా తీర్చిదిద్దాలని, ఘన వ్యర్థాల నిర్వహణ, వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టులు, బయోగ్యాస్ ఉత్పత్తి, మురుగు నీటి శుద్ధి వంటి కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. పర్యావరణ అధ్యయనానికి ఏయూను నాలెడ్జ్ హబ్‌గా అభివృద్ధి చేసి ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాల సరసన నిలపాలన్నారు. విశాఖ నగరంలో కాలుష్య నియంత్రణ కోసం పోర్టు ప్రాంతం నుంచి నగరమంతా ప్రత్యేక చర్యలు చేపడతామని సీఎం వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 2.5 కోట్ల సీడ్ బాల్స్ ద్వారా పచ్చదనం పెంపుకు కృషి




జరుగుతోందని తెలిపారు. సైక్లింగ్, వాకింగ్‌కు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేసి ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్యక్రమం అనంతరం పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సీఎం సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానం నుంచి బీచ్ రోడ్ మీదుగా నోవోటెల్ వరకు సుమారు ఐదున్నర కిలోమీటర్ల దూరాన్ని 21 నిమిషాల్లో సైకిల్‌పై ప్రయాణించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ ర్యాలీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## పచ్చదనం పెంపే భవిష్యత్‌కు భరోసా

**బనగానపల్లె బైపాస్ వెంట మొక్కలు నాటిన ఎమ్మెల్యే**
**ప్రతి కుటుంబం ఇంటికో మొక్క నాటాలని పిలుపు**
**ప్లాస్టిక్ నియంత్రణలో బనగానపల్లె ఆదర్శం**

**బనగానపల్లె, జూన్ 5 (కొత్తస్వరం) :**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బనగానపల్లె నూతన బైపాస్‌కు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ప్రజలతో కలిసి పాదయాత్రగా చేరుకుని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తన వంతు సందేశాన్ని అందించారు. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలు, రైతులు, యువత, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యమే కీలకమని పేర్కొన్నారు. బనగానపల్లెలో శ్రీమతి ఇందిరా రెడ్డి కృషితో 80 నుంచి 90 శాతం వరకు ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ సాధ్యమైందని ప్రశంసించారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంతో పాటు విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంచి భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, యువత, పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.

## రేవంత్ దిష్టిబొమ్మ దహనం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు

**తిమ్మాపేటలో సీఎం పర్యటనకు వ్యతిరేకంగా నిరసనలు**
**ముందస్తు అరెస్టులపై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం**

**నాగర్‌కర్నూల్, జూన్ 5 (కొత్తస్వరం) :**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు పర్యటన నేపథ్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాపేటలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. పాలమూరు జిల్లాను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపిస్తూ సీఎం దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా "సీఎం డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు. సీఎం పర్యటనకు ముందే బీఆర్ఎస్ ముఖ్య నేతలను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకోవడాన్ని పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య సీఎం పర్యటించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. పాలమూరు అభివృద్ధిపై ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే పెండింగ్ ప్రాజెక్టులకు ఎంత మేర నిధులు కేటాయిస్తున్నారో ముందుగా ప్రకటించాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఆ తర్వాతే సీఎం జిల్లాలో పర్యటించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసిందని, రైతులకు ఉపయోగపడే పథకాల అమలులో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులకే మళ్లీ శంకుస్థాపనలు చేయడం తప్ప పాలమూరుకు కొత్తగా చేసిందేమీ లేదని విమర్శించారు. అలాగే పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అమలులో జాప్యంపై కూడా బీఆర్ఎస్ నేతలు ఆక్షేపణ వ్యక్తం చేశారు. పెండింగ్ ప్రాజెక్టుల అంశంపై త్వరలో భారీ పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. నిరసనల నేపథ్యంలో పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది.

## యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు సుప్రీంకోర్టులో చుక్కెదురు

**న్యూఢిల్లీ, జూన్ 5 (కొత్తస్వరం) :**
పాకిస్థాన్ నిఘా సంస్థలకు సున్నితమైన సమాచారాన్ని చేరవేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు సుప్రీంకోర్టులో నిరాశ ఎదురైంది. ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను శుక్రవారం సుప్రీంకోర్టు తిరస్కరించింది. దీంతో ప్రస్తుతం ఆమె జ్యుడీషియల్ కస్టడీలోనే కొనసాగనున్నారు. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించి బెయిల్ మంజూరు చేసేందుకు నిరాకరించింది. ఈ ఏడాది మార్చిలో పంజాబ్ మరియు హర్యానా హైకోర్టు కూడా ఆమెకు బెయిల్ నిరాకరించడంతో జ్యోతి మల్హోత్రా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హర్యానా పోలీసులు నమోదు చేసిన కేసులో ఆమెపై అధికారిక రహస్యాల చట్టం–1923, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని పలు సెక్షన్ల కింద అభియోగాలు నమోదు చేశారు. 'ట్రావెల్ విత్ జో' యూట్యూబ్ ఛానెల్ నిర్వహిస్తున్న జ్యోతి, పాకిస్థాన్ పర్యటనల సందర్భంగా న్యూఢిల్లీలోని పాక్ హైకమిషన్ అధికారితో పరిచయం పెంచుకుని, అనంతరం పలువురు పాక్ నిఘా ఏజెంట్లతో సంబంధాలు కొనసాగించినట్లు దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్నాయి. వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగిన ప్రాంతాలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు, ఇతర సమాచారాన్ని పాక్ ఏజెంట్లకు పంపినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు పేర్కొన్నారు. అలాగే చాట్ రికార్డులను తొలగించినట్లు కూడా దర్యాప్తు బృందం ఆరోపించింది. అయితే తనను ఈ కేసులో తప్పుగా ఇరికించారని, దర్యాప్తు పూర్తై చార్జిషీట్ కూడా దాఖలైనందున బెయిల్ మంజూరు చేయాలని జ్యోతి మల్హోత్రా తరపు న్యాయవాదులు వాదించారు. కానీ కేసు తీవ్రత, దర్యాప్తులో వెల్లడైన అంశాలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. 2025 మే 16న నమోదైన ఈ కేసులో అరెస్టైన జ్యోతి మల్హోత్రా అప్పటి నుంచి కస్టడీలోనే ఉన్నారు. ఈ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సుమారు 2,500 పేజీల చార్జిషీట్‌ను ఇప్పటికే కోర్టులో దాఖలు చేసింది.

## 2.5 కోట్ల సీడ్ బాల్స్ తయారీకి శ్రీకారం

**విజయవాడ, జూన్ 5 (కొత్తస్వరం) :**
రాష్ట్రంలో పచ్చదనాన్ని విస్తరించే లక్ష్యంతో 2.5 కోట్ల సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి, అటవీ–పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్ జిల్లాలోని మూలపాడు బటర్‌ఫ్లై పార్కులో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్వయం సహాయక సంఘాల మహిళలు, విద్యార్థులు, చిన్నారులతో కలిసి స్వయంగా విత్తన బంతులు తయారు చేశారు. అంకుడు, తెల్లపొణికి, వేప, కుంకుడు, రావి, మర్రి, వెదురు, ఉసిరి, చింత, మోదుగ వంటి స్వదేశీ జాతుల విత్తనాలతో సీడ్ బాల్స్ రూపొందించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 300 ప్రాంతాల్లో ఈ కార్యక్రమం ఏకకాలంలో నిర్వహించగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ జిల్లాల్లో జరుగుతున్న తయారీ ప్రక్రియను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. పాల్గొంటున్న ప్రజలతో మాట్లాడి విత్తనాల ఎంపిక, తయారీ పరిమాణాలపై వివరాలు తెలుసుకున్నారు. జూన్ 15 నాటికి 2.5 కోట్ల సీడ్ బాల్స్ సిద్ధం చేయాలని అధికారులకు ఆయన ఆదేశించారు. అనంతరం డ్రోన్ల సహాయంతో కొండ శిఖరాలపై విత్తన బంతులను వెదజల్లే ప్రక్రియను వీక్షించారు. వన సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముందు బటర్‌ఫ్లై పార్కులో ఏర్పాటు చేసిన అటవీ శాఖ స్టాల్స్‌ను సందర్శించిన ఉప ముఖ్యమంత్రి, అక్కడి యోగా హాల్ నమూనాను పరిశీలించి ప్రతి ఎకో టూరిజం పార్కులో యోగా హాల్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కొండపల్లి కొయ్య బొమ్మలు, ఉదయగిరి కళాకారుల చేతిపనులను ఆసక్తిగా తిలకించిన ఆయన, కళాకారులకు అవసరమైన చెక్క అందుబాటులో ఉండేందుకు వుడ్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సంప్రదాయ కళారూపాలకు మార్కెటింగ్, ప్రచారం కల్పించేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి చేతివృత్తుల కళాకారులతో సమావేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అటవీ శాఖ ఉన్నతాధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.




## వికసిత్ భారత్‌కు బ్లూ ఎకానమీ కీలకం





**సీ-ఫుడ్ ఎగుమతుల జాతీయ వర్క్‌షాప్‌లో సీఎం చంద్రబాబు**
**'పాండ్ టు పోర్ట్ - ఫార్మర్ టు గ్లోబల్ కన్స్యూమర్' విధానంతో ముందుకు**
**ఆక్వా రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలకు ఏపీ ఆహ్వానం**
**ప్రొటీన్ ఆహారం, సైక్లింగ్‌తో ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం**

**విశాఖపట్నం, జూన్ 5 (కొత్తస్వరం) :**
వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో బ్లూ ఎకానమీ కీలక పాత్ర పోషిస్తుందని ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన జాతీయ సీ–ఫుడ్ ఎగుమతుల వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఆయన, 'పాండ్ టు పోర్ట్, ఫార్మర్ టు గ్లోబల్ కన్స్యూమర్, బ్లూ ఎకానమీ టు వికసిత్ భారత్' అనే దృక్పథంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భారత్ ఆశయాలు, అభివృద్ధి లక్ష్యాల సాధనలో ఆంధ్రప్రదేశ్ బ్లూ ఎకానమీ కీలకంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేసిన సీఎం, ఆక్వా రంగంలో ఆవిష్కరణలు చేసే పారిశ్రామికవేత్తలను రాష్ట్రం సాదరంగా ఆహ్వానిస్తోందన్నారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, ఏపీలో పెట్టుబడులు పెట్టే వారికి పూర్తి సహకారం, ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆక్వా ఉత్పత్తుల్లో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుందని, ఆరోగ్యకరమైన జీవనశైలికి ఇవి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ప్రొటీన్ ఆధారిత ఆహారాన్ని ఎక్కువగా తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రతిరోజూ ప్రొటీన్ ఆహారం తీసుకోవడంతో పాటు సైక్లింగ్ అలవాటు చేసుకోవాలని సూచించిన సీఎం, తాను కూడా ఈ సమావేశానికి సైకిల్‌పైనే వచ్చానని చెప్పారు. సైక్లింగ్ వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా ఖర్చులు కూడా తగ్గుతాయని అన్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్న ఆయన, పునరుత్పాదక ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ దేశానికి మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రశంసించిన సీఎం, 21వ శతాబ్దం భారతదేశానిదేనని, దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు ప్రధాని మోదీ సమర్థంగా పనిచేస్తున్నారని అన్నారు. ప్రధానిగా 12 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న మోదీకి మరింత బలాన్ని అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.




## ఏపీలో స్మార్ట్ సిటీలకు రష్యాతో భాగస్వామ్యం

**సెయింట్ పీటర్స్‌బర్గ్ అధికారులతో మంత్రి లోకేష్ కీలక భేటీ**
**సేఫ్ అండ్ స్మార్ట్ సిటీల అభివృద్ధిపై చర్చలు**
**ఉమ్మడి వర్కింగ్ గ్రూప్ ఏర్పాటుకు నిర్ణయం**

**అమరావతి/రష్యా, జూన్ 5 (కొత్తస్వరం) :**
ఆంధ్రప్రదేశ్‌లో సేఫ్ అండ్ స్మార్ట్ సిటీల అభివృద్ధి, నిర్వహణ కోసం రష్యాలోని Saint Petersburg ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రష్యా పర్యటనలో ఉన్న రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి Nara Lokesh సెయింట్ పీటర్స్‌బర్గ్ ప్రభుత్వ రీజనల్ ఫారిన్ ఎఫైర్స్ విభాగం చీఫ్ ఎక్స్‌పర్ట్ Polina Polukhinaతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో సురక్షితమైన, ఆధునిక నగరాల నిర్మాణానికి సంబంధించి పలు అంశాలపై ఇరుపక్షాలు చర్చించాయి. ముఖ్యంగా సేఫ్ అండ్ స్మార్ట్ సిటీల రూపకల్పన, పౌర భాగస్వామ్యం, డేటా ఆధారిత నగర నిర్వహణ, డిజిటల్ విద్యాభివృద్ధి, విశ్వసనీయ మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ భేటీ అనంతరం ఉమ్మడి వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి లోకేష్ వెల్లడించారు. స్మార్ట్ సిటీలు, డిజిటల్ గవర్నెన్స్, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించి ఇరువైపులా అనుభవాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం పంచుకునేందుకు ఈ వర్కింగ్ గ్రూప్ వేదికగా పనిచేయనుంది. రాష్ట్రంలోని నగరాలను మరింత సురక్షితంగా, సాంకేతికంగా అభివృద్ధి చేయడంలో ఈ సహకారం కీలకంగా మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్‌లో పట్టణాభివృద్ధి, డిజిటల్ సేవల విస్తరణ, ఆధునిక నగర నిర్వహణ వ్యవస్థల అమలుకు ఈ భాగస్వామ్యం దోహదపడనుంది.



## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**మంత్రి కొలుసు పార్థసారథి**
**చేతుల మీదుగా మొక్కల నాటకం**
**ప్రకృతిని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత**
**ఒక్కొక్కరు కనీసం ఒక మొక్కను నాటాలని పిలుపు**
**పచ్చదనమే భావితరాలకు అమూల్యమైన సంపద**
**హరితాంధ్ర సాధనకు ప్రజలందరి సహకారం అవసరం**

**విజయవాడ, జూన్ 5 (కొత్త స్వరం) :**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గౌరవ మంత్రివర్యులు శ్రీ కొలుసు పార్థసారథి గారు స్వయంగా మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ నిబద్ధతను చాటారు. ప్రకృతిని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చదనమే భావితరాలకు అమూల్యమైన సంపద అని పేర్కొంటూ, పర్యావరణ సమతుల్యత కోసం సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు. "ఒక్క మొక్క – వెయ్యి ప్రాణాలకు ఆధారం" అనే సందేశంతో హరితాంధ్ర సాధనకు అందరూ భాగస్వాములు కావాలని మంత్రివర్యులు కోరారు.

## వైఎస్ షర్మిలకు రాజ్యసభ ఛాన్స్ మిస్

**కర్ణాటక కాంగ్రెస్ జాబితాలో చోటు దక్కలేదు**
**ముగ్గురు అభ్యర్థులను ప్రకటించిన అధిష్ఠానం**
**షర్మిల అనుచరుల్లో నిరాశ**

**బెంగళూరు, జూన్ 5 (కొత్తస్వరం) :**
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు రాజ్యసభ ద్వారా పార్లమెంట్‌లో అడుగుపెట్టే అవకాశం ఈసారి దక్కలేదు. కర్ణాటక నుంచి రాజ్యసభకు పోటీ చేయనున్నారంటూ గత కొద్ది రోజులుగా సాగిన ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ తాజా నిర్ణయంతో తెరపడింది. కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించిన కర్ణాటక రాజ్యసభ అభ్యర్థుల జాబితాలో షర్మిల పేరు లేకపోవడంతో ఆమె అనుచరులు, కాంగ్రెస్ శ్రేణులు నిరాశ వ్యక్తం చేస్తున్నాయి. కర్ణాటకలో ఖాళీగా ఉన్న మూడు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ మల్లికార్జున ఖర్గే, పవన్ ఖేర, మన్సూర్ అలీ ఖాన్ లను అభ్యర్థులుగా ప్రకటించింది. దీంతో షర్మిలకు టికెట్ ఖాయమనే ఊహాగానాలు నిజం కాలేదు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి రాహుల్ గాంధీ, డీకే శివకుమార్, సిద్ధరామయ్యసహా పలువురు కాంగ్రెస్ ముఖ్య నేతలు హాజరుకానున్నారు. రాజ్యసభ టికెట్ దక్కకపోవడంతో షర్మిల భవిష్యత్ రాజకీయ ప్రస్థానంపై మరోసారి చర్చ మొదలైంది. అయితే పార్టీ అధిష్ఠానం నుంచి ఆమెకు భవిష్యత్తులో ఏదైనా కీలక బాధ్యత లేదా అవకాశం లభిస్తుందా అనే అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఆదోనికి చెందిన వ్యాపారి కుటుంబం దుర్మరణం**
**గజేశ్వర్ రెడ్డి, భార్య, కుమార్తె మృతి**
**విషాదంలో మునిగిన ఆదోని..**
**బంద్ పాటించిన వ్యాపారులు**

**ఆదోని/తుమకూరు, జూన్ 5 (కొత్తస్వరం) :**
కర్ణాటకలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన ఒకే కుటుంబంలోని ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. తుమకూరు జిల్లా చిక్కనాయకనహళ్లి తాలూకా పరిధిలోని హులియారు సమీపంలో బళ్లారి–శ్రీరంగపట్నం జాతీయ రహదారిపై రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో ఆదోనికి చెందిన ప్రముఖ కోళ్ల వ్యాపారి గజేశ్వర్ రెడ్డి, ఆయన భార్య, కుమార్తె అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద సమయంలో వీరంతా ఒకే కారులో ప్రయాణిస్తున్నట్లు సమాచారం. మరో కారులో ప్రయాణిస్తున్న పలువురికి తీవ్ర గాయాలు కాగా, వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అతివేగం లేదా ఇతర సాంకేతిక కారణాల వల్ల ప్రమాదం జరిగిందా అనే కోణంలో విచారణ కొనసాగిస్తున్నారు. గజేశ్వర్ రెడ్డి మృతివార్తతో ఆదోని పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానిక వ్యాపార వర్గాల్లో ఆయనకు ఉన్న గుర్తింపు నేపథ్యంలో పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నివాళిగా శుక్రవారం కోళ్ల వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించి తమ వ్యాపార సంస్థలను మూసివేశారు. ఈ ప్రమాదం ఆదోని పట్టణ ప్రజలను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. మృతుల కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు హృదయ విదారకంగా మారాయి.

## నెట్ జీరో హెల్దీ క్యాంపస్‌కు శ్రీకారం

**వెల్దుర్తి గురుకులంలో అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటింగ్ కార్యక్రమం**

**మామిడి, నేరేడు మొక్కలు నాటిన కలెక్టర్, ఎమ్మెల్యే**

**ఉపాధి హామీ శ్రామికులతో ముచ్చటించిన కలెక్టర్**

**వెల్దుర్తి, జూన్ 5 (కొత్తస్వరం) :**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వెల్దుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నెట్ జీరో హెల్దీ క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ. శ్యాంబాబు పాల్గొని మామిడి, నేరేడు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యాసంస్థల్లో పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా విద్యార్థుల్లో ప్రకృతి పట్ల అవగాహన, బాధ్యత పెరుగుతుందని పేర్కొన్నారు. నెట్ జీరో హెల్దీ క్యాంపస్ లక్ష్యాలను సాధించేందుకు విస్తృతంగా మొక్కలు నాటడం, వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ డా. ఏ. సిరి ఉపాధి హామీ పథకం శ్రామికులతో మాట్లాడారు. ఉపాధి హామీ పనుల అమలు, వారి సమస్యలు, సంక్షేమ అంశాలపై ఆరా తీసి, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, గురుకుల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.







## సాలిడ్ వేస్ట్ నిర్వహణలో నిబంధనల అమలు కీలకం

**ప్రత్యేక సమావేశంలో కలెక్టర్ డా. ఏ. సిరి సూచనలు**

**పరిశుభ్రమైన జిల్లాల నిర్మాణానికి సమష్టి కృషి అవసరం**

**సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరిత**

**కర్నూలు, జూన్ 5 (కొత్తస్వరం) :**

ఘన వ్యర్థాల నిర్వహణలో నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం ద్వారా పరిశుభ్రమైన పట్టణాలు, గ్రామాల నిర్మాణం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అన్నారు. నగరంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో శుక్రవారం సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్‌పై నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఘన వ్యర్థాల సేకరణ, వేరు చేయడం, శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో చెత్త నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ, పరిశుభ్రత పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేష్

**అధికారికంగా ప్రకటించిన పవన్ కల్యాణ్**

**శనివారం నామినేషన్ దాఖలు చేయనున్న పారిశ్రామికవేత్త**

**కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచినందుకే అవకాశం**

**అమరావతి, జూన్ 5 (కొత్తస్వరం) :**

జనసేన పార్టీకి కేటాయించిన రాజ్యసభ స్థానానికి అభ్యర్థిగా ప్రముఖ పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్ పేరును పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి Pawan Kalyan అధికారికంగా ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం ఈ మేరకు పార్టీ నిర్ణయం వెల్లడించింది. లింగమనేని రమేష్ శనివారం మధ్యాహ్నం రాజ్యసభ ఎన్నికల కోసం తన నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. 2015 నుంచి పవన్ కల్యాణ్‌తో పాటు జనసేన పార్టీకి సన్నిహితంగా ఉంటూ పార్టీ కార్యక్రమాలకు మద్దతుగా నిలుస్తున్నారని జనసేన పేర్కొంది. రాష్ట్ర అభివృద్ధికి సామాజిక వర్గాల మధ్య సఖ్యత, సోషల్ ఇంజినీరింగ్ అవసరమనే పవన్ కల్యాణ్ ఆలోచనలకు ఆకర్షితులై రమేష్ పార్టీతో అనుబంధాన్ని కొనసాగించారని వెల్లడించింది. 2019 ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వచ్చినప్పటికీ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై విశ్వాసంతో కొనసాగారని తెలిపింది. పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన వారికి కుల, మతాలకు అతీతంగా ప్రాధాన్యం ఇవ్వాలనే విధానంలో భాగంగానే ఈ ఎంపిక జరిగిందని జనసేన వర్గాలు పేర్కొన్నాయి. ఎన్నో ఒత్తిళ్లు, సవాళ్ల మధ్య కూడా పార్టీకి వెన్నుదన్నుగా నిలిచినందుకు గుర్తింపుగా రాజ్యసభ అవకాశం కల్పించినట్లు వివరించాయి. ఈ ప్రకటనతో జనసేన శ్రేణుల్లో ఉత్సాహం నెలకొనగా, రాబోయే రాజ్యసభ ఎన్నికల్లో లింగమనేని రమేష్ ఎన్నిక దాదాపు ఖాయమనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం





**పాణ్యం నియోజకవర్గ నాల్గవ పర్యటనలో ఫిర్యాదుల స్వీకరణ**

**మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ప్రజలతో ముఖాముఖి**

**అర్జీలపై తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశాలు**

**కర్నూలు, జూన్ 5 (కొత్తస్వరం) :**

'ఒక్క నెల – ఒక నియోజకవర్గం – నాలుగు పర్యటనలు' కార్యక్రమంలో భాగంగా పాణ్యం నియోజకవర్గానికి సంబంధించిన నాల్గవ పర్యటన సందర్భంగా కర్నూలు నగరంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత పాల్గొని ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, భూ వివాదాలు, తాగునీరు, రహదారులు తదితర అంశాలపై ప్రజలు అర్జీలు అందజేశారు. అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

**మంత్రి నారాయణ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఏ. సిరి పాల్గొనడం**

**అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష**

**జిల్లా స్థాయి అమలుపై అధికారులతో చర్చ**



**కర్నూలు, జూన్ 5 (కొత్తస్వరం) :**

రాష్ట్రంలోని పట్టణాభివృద్ధి పనుల పురోగతిపై రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి జిల్లా కేంద్రం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న పట్టణాభివృద్ధి ప్రాజెక్టులు, మౌలిక వసతుల కల్పన, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి, ఇతర పురపాలక పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించినట్లు సమాచారం. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా పరిధిలో కొనసాగుతున్న పట్టణాభివృద్ధి కార్యక్రమాల అమలు, పెండింగ్ పనుల పురోగతిపై కలెక్టర్ సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువుల్లో పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## సుందరీకరణ విధ్వంసకులను ఉపేక్షించొద్దు





**పోస్టర్లు, బ్యానర్లతో నగర అందాన్ని పాడు చేస్తే చర్యలు**

**జరిమానాలు, అవసరమైతే కేసులు నమోదు చేయాలని ఆదేశం**

**స్వచ్ఛత పనులను పరిశీలించిన కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూలు, జూన్ 5 (కొత్తస్వరం) :**

నగర సుందరీకరణను పోస్టర్లు, బ్యానర్లు అతికించి పాడు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. శుక్రవారం ధర్నా చౌక్ కూడలి, హంద్రీ నది తీర ప్రాంతాలను ఆయన పరిశీలించి పారిశుధ్య పరిస్థితులను సమీక్షించారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో స్వయంగా పర్యవేక్షిస్తూ స్వచ్ఛత పనులు చేపట్టించారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా సమీపంలోని తోపుడు బండ్ల వ్యాపారులను హెచ్చరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోని అన్న క్యాంటీన్‌ను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర సుందరీకరణను దెబ్బతీసేలా పోస్టర్లు, బ్యానర్లు అతికించవద్దని పలుమార్లు హెచ్చరించినప్పటికీ కొందరిలో మార్పు కనిపించడం లేదన్నారు. ఇకపై అలాంటి వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. పోస్టర్లు అతికించిన వ్యక్తులను గుర్తించి ఫోన్ ద్వారా హెచ్చరించడంతో పాటు జరిమానాలు విధించాలని, అవసరమైతే కేసులు నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నగర పరిశుభ్రత, అందాన్ని కాపాడేందుకు ప్రజలు కూడా సహకరించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ జిలాని తదితర అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**ప్రతిభకు ప్రోత్సాహం.. 176 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులకు సత్కారం**

**ప్రతి విద్యార్థిపై రూ. లక్ష వ్యయం చేస్తున్నాం: మంత్రి సంధ్యారాణి**

**ఐఏఎస్, ఐపీఎస్ లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపు**

**గిరిజన విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి**



**విజయవాడ, జూన్ 5 (కొత్తస్వరం) :**

గిరిజన విద్యార్థులు భయం, బిడియం, సంకోచాలను వీడి ధైర్యంగా ముందుకు సాగి ఐఏఎస్, ఐపీఎస్ వంటి అత్యున్నత ఉద్యోగాలను సాధించాలని గిరిజన సంక్షేమ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ఉపాధ్యాయుల సత్కార కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గిరిజన విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రతి విద్యార్థిపై దాదాపు రూ. లక్ష వరకు వ్యయం చేస్తూ నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. 'తల్లికి వందనం' పథకంతో పాటు యూనిఫారాలు, బూట్లు, పుస్తకాలు, ట్రంక్ బాక్సులు, బెడ్‌షీట్లు వంటి అవసరాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. పదో తరగతిలో 591 మార్కులు సాధించిన పార్థు, 590 మార్కులు సాధించిన జాస్మిన్ వంటి విద్యార్థులు గిరిజన సమాజానికి ఆదర్శంగా నిలిచారని మంత్రి అభినందించారు. 90 శాతానికి పైగా మార్కులు సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మొబైల్ ఫోన్లకు పరిమితం కాకుండా క్రీడలు, శారీరక వ్యాయామం, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. గంజాయి, బెట్టింగ్ వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, గ్రామీణ రహదారుల కోసం రూ.2,500 కోట్లు కేటాయించామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో కాఫీ సాగును ప్రోత్సహించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంచుతున్నామని చెప్పారు. అలాగే గిరిజన రైతులకు 90 శాతం సబ్సిడీతో విత్తనాలు, టార్పాలిన్లు, ఆయిల్ ఇంజిన్లు, ట్రాక్టర్లు అందిస్తున్నట్లు వెల్లడించారు. పల్నాడు జిల్లాకు చెందిన విద్యార్థినులు రూపొందించిన 'ప్రోటోటైప్ షూ' రాష్ట్రస్థాయి అవార్డు సాధించడం గర్వకారణమని పేర్కొన్న మంత్రి, ఆవిష్కరణలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని హామీ ఇచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్క నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మొత్తం 176 మంది ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. వీరిలో ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్ రాష్ట్ర, జిల్లా టాపర్లు, ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ఐఐటీ–జేఈఈలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఉన్నారు. కార్యక్రమంలో ఎం. మల్లిఖార్జున నాయక్, ఎస్. భార్గవి, ఎం. గౌతమి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు.


## అమెరికా సభకు పవన్ కల్యాణ్‌ను ఆహ్వానించిన కేఏ పాల్

**ప్రాంతీయ వివాదాలపై పవన్ వ్యాఖ్యలను తప్పుబట్టిన ప్రజాశాంతి పార్టీ అధినేత**

**జూన్ 14న హ్యూస్టన్‌లో జరిగే సభకు రావాలని ఆహ్వానం**

**ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచన**

**అమరావతి/హైదరాబాద్, జూన్ 5 (కొత్తస్వరం) :**



జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి Pawan Kalyan ఇటీవల తెలంగాణ రాజకీయాలపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు K. A. Paul స్పందించారు. ప్రాంతాల మధ్య విభేదాలను పెంచేలా వ్యాఖ్యలు చేయడం సమంజసమా అని ప్రశ్నిస్తూ పవన్ వ్యాఖ్యలను ఆయన విమర్శించారు. ప్రజలు తమకు ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తున్న సమయంలో రాజకీయ నాయకులు ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని కేఏ పాల్ సూచించారు. ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టే రాజకీయాల కంటే అభివృద్ధి, సంక్షేమ అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమెరికాలోని Houston నగరంలో జూన్ 14న తాను నిర్వహించనున్న భారీ సభకు పవన్ కల్యాణ్ హాజరుకావాలని కేఏ పాల్ ఆహ్వానించారు. ఈ సభలో భారతీయుల సమస్యలు, ప్రపంచ శాంతి, అభివృద్ధి అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. కాగా, ఇటీవల జరిగిన మీడియా సమావేశంలో పవన్ కల్యాణ్ జనసేన పార్టీ తెలంగాణలో కూడా ఎన్నికల్లో పోటీ చేస్తుందని, త్వరలో రాష్ట్రంలో పర్యటిస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**'పోలీస్ సంక్షేమ దివస్'లో అర్జీలు స్వీకరించిన ఎస్పీ సునీల్ షొరాణ్**

**సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశం**

**పోలీసు సిబ్బంది సంక్షేమమే లక్ష్యమని స్పష్టం**

**నంద్యాల, జూన్ 5 (కొత్తస్వరం) :**

పోలీసు సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ తెలిపారు. పోలీసు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన 'పోలీస్ సంక్షేమ దివస్' (గ్రీవెన్స్ డే) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది, హోంగార్డులు హాజరై తమ వ్యక్తిగత, వృత్తిపరమైన సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. సిబ్బంది నుంచి వినతులను స్వయంగా స్వీకరించిన ఎస్పీ, వారి సమస్యలను అడిగి తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే అందిన వినతులపై వెంటనే స్పందించి పరిష్కార మార్గాలు చేపట్టాలని సంబంధిత పోలీసు ప్రధాన కార్యాలయ అధికారులను ఆదేశించారు. సిబ్బంది సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నిరంతరం విధి నిర్వహణలో నిమగ్నమై ఉండే పోలీసు సిబ్బంది మానసిక ప్రశాంతత, సంక్షేమం తమకు ఎంతో ముఖ్యమన్నారు. 'పోలీస్ వెల్ఫేర్ డే' ద్వారా సిబ్బంది సమస్యలను గుర్తించి పరిష్కరిస్తున్నామని తెలిపారు. విధుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు సిబ్బంది పనిచేసే వాతావరణం కల్పించడం ద్వారా



ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


**పాత్రికేయులు కావలెను**

కొత్తస్వరం దినపత్రికకు అనుభవం కలిగిన, వార్తా కథనాలు (స్టోరీలు) రాయగలిగే పాత్రికేయ మిత్రులు కావలెను.

నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని ప్రాంతాలకు రిపోర్టర్లు అవసరం

నందికొట్కూరు - నందికొట్కూరు రూరల్ - పగిడ్యాల - జూపాడుబంగ్లా - కొత్తపల్లె - పాములపాడు - మిడుతూరు

కొత్తస్వరం 9492813364

# కొత్తస్వరం
తెలుగు దిన పత్రిక



## ఎన్‌టీఏ రద్దు చేయాలి.. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

**కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఏ, ఆర్వైఏ ధర్నా**

**పరీక్షల నిర్వహణలో వైఫల్యాలపై నిరసన**

**విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని డిమాండ్**

**కర్నూలు, జూన్ 5 (కొత్తస్వరం) :**
ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (AISA), రెవల్యూషనరీ యూత్ అసోసియేషన్ (RYA) రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు శుక్రవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలకు నిరసనగా ఎన్‌టీఏ (NTA)ను రద్దు చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, నిరుద్యోగ యువత కష్టపడి చదివి నీట్, యూజీసీ–నెట్, సీయూఈటీ, ఎస్ఎస్‌సీ జీడీ, సీబీఎస్ఈ తదితర పరీక్షలు రాస్తున్నారని పేర్కొన్నారు. అయితే పేపర్ లీకేజీలు, పరీక్షల నిర్వహణలో లోపాల కారణంగా విద్యార్థుల ఆశలు, భవిష్యత్తు దెబ్బతింటోందని ఆరోపించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే విధానాలను నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వామిదాసుగారి నాగార్జున, సాయి పవన్తో పాటు అరవింద్, అరుణ్, సాయి, హరి, నవీన్ తదితర విద్యార్థి, యువజన నాయకులు పాల్గొన్నారు.




## 1015 మంది రైతులకు భూ హక్కుల పాస్ పుస్తకాల పంపిణీ

**'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య**

**రీసర్వేతో భూ యాజమాన్య సమస్యలకు పరిష్కారం**

**రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న ఎమ్మెల్యే**






**జూపాడుబంగ్లా, జూన్ 5 (కొత్తస్వరం) :**
'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా జూపాడుబంగ్లా మండలం తంగడంచ గ్రామంలో శుక్రవారం 1015 మంది రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదార పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. రీసర్వే ప్రక్రియ పూర్తైన అనంతరం మంజూరైన ఈ పాస్ పుస్తకాలను నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల సంక్షేమం, భూ హక్కుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రీసర్వే ప్రక్రియ ద్వారా భూ యాజమాన్యానికి సంబంధించిన వివాదాలు, సమస్యలను పరిష్కరించి రైతులకు స్పష్టమైన హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. భూ రికార్డులను పారదర్శకంగా రూపొందించడం ద్వారా రైతులకు భరోసా కల్పించడంతో పాటు భవిష్యత్‌లో వివాదాలకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతు పక్షపాత ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు ఆనందం వ్యక్తం చేశారు. పారదర్శకంగా రీసర్వే నిర్వహించి తక్కువ సమయంలో పాస్ పుస్తకాలు అందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాస్తారోకోను విజయవంతం చేయాలి: వామపక్షాలు

**జూన్ 9న ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఆందోళన**

**పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుపై మండిపాటు**

**ముఖ్య కార్యకర్తల సమావేశంలో పిలుపు**




**నందికొట్కూరు, జూన్ 5 (కొత్తస్వరం) :**
పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఎరువుల ధరల పెరుగుదలకు నిరసనగా ఈ నెల 9న చేపట్టనున్న రాస్తారోకో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. శుక్రవారం నందికొట్కూరులోని సీపీఎం కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సమావేశానికి సీపీఎం నాయకుడు పి. పక్కిరి సాహెబ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు ఎం. నాగేశ్వరావు, వై. నరసింహులు, పి. వెంకటేశ్వర్లు, వి. అరులప్ప మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రజలపై ధరల భారం మోపుతోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. వాణిజ్య గ్యాస్ ధరల పెంపుతో చిన్న వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఉపాధి హామీ పథకానికి నిధుల కోత, రైతులకు అందించే ఎరువులు, విత్తనాల సబ్సిడీల తగ్గింపుపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టనున్న రాస్తారోకో కార్యక్రమంలో కార్మికులు, రైతులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి టి. గోపాలకృష్ణ, ఐఎఫ్‌టీయూ నాయకులు మస్జిద్ మియా, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# అనంత అరణ్యతో పచ్చదనానికి కొత్త ఊపు





**కేజీబీవీ ఆవరణలో అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్ ప్రారంభం**

**మొక్కలు నాటి హరితహారంలో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే**

**మొక్కల సంరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం**

**ఆళ్లగడ్డ, జూన్ 5 (కొత్తస్వరం) :**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆళ్లగడ్డ మండలంలోని కోటకందుకూరు గ్రామంలో ఉన్న కేజీబీవీ పాఠశాల ఆవరణలో అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటేషన్ (అనంత అరణ్య) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అనంత అరణ్య ఏర్పాటు ద్వారా పర్యావరణ పరిరక్షణకు మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పచ్చదనం పెంపుతో వాతావరణ సమతుల్యత సాధించడంతో పాటు జీవవైవిధ్య పరిరక్షణకు కూడా దోహదపడుతుందన్నారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే మొక్కలు నాటి హరితహార కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు కూడా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై పచ్చదనం విస్తరణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక





**'వన్ మంత్ - ఫోర్ విజిట్' కార్యక్రమంలో వినతుల స్వీకరణ**

**ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన కలెక్టర్, ఎమ్మెల్యే**

**ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యం**

**ఆళ్లగడ్డ, జూన్ 5 (కొత్తస్వరం) :**
'వన్ మంత్ – ఫోర్ విజిట్' కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొని ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు, సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా పెన్షన్లు, భూ సమస్యలు, గృహాల మంజూరు, తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అందిన ప్రతి వినతిని పరిశీలించి సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడం, స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి పరిష్కరించడం, ప్రజాపాలనను పారదర్శకంగా అందించడం 'వన్ మంత్ – ఫోర్ విజిట్' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సైకిల్ యాత్రతో పర్యావరణ పరిరక్షణ సందేశం

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య వినూత్న కార్యక్రమం**

**అల్లూరు నుంచి నందికొట్కూరు వరకు 8 కి.మీ సైకిల్ ప్రయాణం**

**మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణకు ప్రజలకు పిలుపు**

**నందికొట్కూరు, జూన్ 5 (కొత్తస్వరం) :**
ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య వినూత్నంగా సైకిల్ యాత్ర చేపట్టారు. నందికొట్కూరు మండలంలోని అల్లూరు గ్రామం నుంచి నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని మిద్దూరు రోడ్డులో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు సుమారు 8 కిలోమీటర్ల దూరాన్ని సైకిల్‌పై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం మొక్కలు నాటి హరితహార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను స్వీకరించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని అన్నారు. మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, విద్యుత్‌ను ఆదా చేయడం వంటి చిన్న చర్యలే పెద్ద మార్పులకు దారి తీస్తాయని పేర్కొన్నారు. ప్రకృతి పరిరక్షణ పట్ల తన నిబద్ధతను కార్యరూపంలో చూపించేందుకు సైకిల్‌పై ప్రయాణించానని, దీని ద్వారా ప్రజల్లో పర్యావరణ చైతన్యం పెంపొందడంతో పాటు యువతకు స్ఫూర్తినివ్వాలన్నదే తన ఉద్దేశమని తెలిపారు. "పర్యావరణాన్ని కాపాడితేనే భవిష్యత్తు సురక్షితం" అనే సందేశాన్ని సమాజానికి చేరవేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైకిల్ ర్యాలీతో పర్యావరణ పరిరక్షణ సందేశం



**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గౌరు చరిత రెడ్డి పిలుపు**

**మొక్కలు నాటి పచ్చదనం పెంపునకు ప్రజల సహకారం కోరిన ఎమ్మెల్యే**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు, కార్యకర్తలు**




**కర్నూలు, జూన్ 5 (కొత్తస్వరం) :**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్లూరు అర్బన్ 21వ వార్డు కిసాన్ నగర్ పార్క్ వద్ద పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ అవసరంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ పచ్చదనం పెంపునకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ర్యాలీ అనంతరం ఎమ్మెల్యే మొక్కలు నాటి హరితహార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇంటికో మొక్క, ఊరికో పచ్చదనం అనే లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో చెట్ల పెంపకం కీలకమని పేర్కొన్న ఎమ్మెల్యే, భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు అందరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




Edited, Printed, Published by KEDEM RAVI RAJU, Printed at 3-151, DAMAGATLA NANDIKOTKURU, NANDYAL, ANDHRA PRADESH - 518432, A.P., VSAR PUBLICATIONS, 91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL, ANDHRA PRADESH - 518006, A.P., Editor : KEDEM RAVI RAJU, Cell No. 9912213364, Email:kothaswaram2024@gmail.com, PRGI No. APTEL/2010/31893, WebSite : www.kothaswaram.com

# కొత్తస్వరం
తెలుగు దిన పత్రిక
మేడ్చల్ - మల్కాజ్‌గిరి
శనివారం, జూన్ 6, 2026 పేజీ 5


# జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేశ్

**అమరావతి, జూన్ 5 (కొత్తస్వరం):**
జనసేన రాజ్యసభ అభ్యర్థిగా పారిశ్రామిక వేత్త లింగమనేని రమేశ్ పేరు ఖరారైంది. రాజ్యసభ అభ్యర్థిత్వంపై పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నిర్ణయం తీసుకున్నట్లు జనసేన ప్రకటించింది. ఈ మేరకు పవన్ రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ వెల్లడించారు. లింగమనేని రమేశ్‌కు 2015 నుంచి జనసేనతో అనుబంధం ఉంది. రాష్ట్రం అభివృద్ధి చెందాలనే పవన్ ఆలోచనలకు ఆయన ఆకర్షితులయ్యారు. శనివారం మధ్యాహ్నం రమేశ్ నామినేషన్ వేస్తారని హరి ప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్రం నుంచి ఖాళీ అయిన నాలుగు రాజ్యసభ స్థానాల్లో మOడు తెదేపా, ఒకటి జనసేన తీసుకోవాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. బిజెపికి కూడా కేటాయించాలన్న విషయంలో టిడిపి ఎలాంటి స్పందనా వ్యక్తం చేయలేదు.

## పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన విఠల్ నాయక్, స్వర్ణరాజ్





**మేడ్చల్ జిల్లా, కాప్రా, జూన్ 05, కొత్త స్వరం ప్రతినిధి :**
పర్యావరణ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ కాప్రా డివిజన్ మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,డివిజన్ అధ్యక్షుడు కోబారినోరి నాగశషు గారితో కలిసి మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ ప్రజలందరికి పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.డిఎల్ఆర్ ఎంక్లేవ్ కాలనీలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం జరిగిందన్నారు.మొక్కలు పర్యావరణ సమతుల్యానికి దోహధపడతాయని, ప్రతీ పౌరుడు మొక్కలు నాటాలన్నారు.ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్, శివమణి ,డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగ శేషు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూర్ణ యాదవ్, కాప్రా డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్, జి సత్యనారాయణ, తన్నీరు శ్రీహరి, వినయ్, మనోజ్ కుమార్,యుబిడి వింగ్ ఫీల్డ్ అసిస్టెంట్ జి అజయ్ కుమార్, శ్రీచక్ర కాలనీ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు జార్జ్ పెలెక్స్, డా సురేష్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం

**శోకం మిగిల్చిన ఎల్లమ్మ పండగ వేడుక**
**మంజీరాలో ఈతకు వెళ్లి నలుగురు మృత్యువాత**

**కామారెడ్డి, జూన్ 5 (కొత్తస్వరం):**
కామారెడ్డి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. మంజీరా నదిలో స్నానానికి దిగిన నలుగురు ప్రమాదవశాత్తు నీట మునిగి గల్లంతయ్యారు. స్థానికులు గాలింపు చేపట్టగా.. ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పిట్లం మండలం మంగల్ కిష్టాపూర్ గ్రామానికి చెందిన కొంతమంది బాన్సువాడ మండలం బుడిమి శివారులోని మంజీరా నది వద్ద ఎల్లమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చారు. వీరిలో భానుప్రసాద్, అనిత, పావని , శివాని నదిలో స్నానానికి దిగారు. ఈ క్రమంలో నదిలో నలుగురూ గల్లంతయ్యారు. స్థానికులు గాలింపు చేపట్టి భానుప్రసాద్‌ను రక్షించారు. మిగిలిన ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మంజీరా నదిలో ఈతకు వెళ్లి నలుగురు చిన్నారులు నీట మునిగి మృత్యువాత పడ్డారు. బొల్లాక్‌పల్లి సమీపంలోని మంజీరా నదిలో అనిత, పావని, శ్రీవాణి, భాను ఈతకు దిగారు. వీరంతా నదిలో ఊబిలో చిక్కుకుపోయారు. ఈ విషయాన్ని గమనించిన సమీపంలోని ఒక మహిళ వారిని రక్షించే ప్రయత్నం చేసి తీవ్రంగా గాయపడింది. స్థానికులు వెంటనే ఆమెను రక్షించారు. అలాగే ఊబిలో చిక్కుకున్న మృతదేహాలను స్థానికుల సహాయంతో బయటకు తీశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు బొల్లాక్‌పల్లికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శుక్రవారం బాన్సువాడ మండలం బుడిమి గ్రామం వద్ద ఎల్లమ్మ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆ గ్రామానికి చెందిన పలు కుటుంబాలు పాల్గొన్నాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వేడుక జరిగింది. అనంతరం భోజనాలు చేసిన తర్వాత నలుగురు చిన్నారులు మంజీరా నదిలో ఈత కొట్టేందుకు వెళ్లి.. ఊబిలో చిక్కుకుని మరణించారని పోలీసులు చెప్పారు. వీరంతా 10 ఏళ్ల లోపు వారేనని తెలిపారు. చిన్నారుల మృతితో వారి తల్లిదండ్రులతో పాటు బంధువుల రోదనలు మిన్నంటాయి.

## ప్లాస్టిక్ కు దూరంగా ఉందాం

**జూట్ బ్యాగ్‌లు పంచిన న్యాయవాది**

**జగిత్యాల, జూన్ 5 (కొత్తస్వరం):**
జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రంలో ప్లాస్టిక్ కవర్లను వినియోగించవద్దని కోరుతూ ప్రముఖ న్యాయవాది మధుసూదన్ రెడ్డి కోరారు. రానున్న గోదావరి పుష్కరాల్లోనూ ప్లాస్టిక్‌ను దూరం పెట్టాలన్నారు. ఈ మేరకు ఆయన భక్తులకు 2500 జ్యూట్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. రానున్న గోదావరి పుష్కరాల నాటికి ధర్మపురి పుణ్యక్షేత్రంలో ప్లాస్టిక్ కవర్లు లేకుండా చేయాలని పిలుపునిచ్చారు. అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి, ఉపాధ్యక్షులు రామయ్య, దేవస్థానం మాజీ ఛైర్మన్ జక్కు రవీందర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బారావు మృతి మానవ హక్కుల ఉద్యమానికి తీరనిలోటు

**సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ నేతల నివాళి**
**హెచ్‌ఆర్‌ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పి. సుబ్బారావు మృతి పట్ల దిగ్భ్రాంతి**
**పౌర, ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణకు జీవితాంతం కృషి**
**విద్యార్థుల్లో సామాజిక చైతన్యం పెంపొందించిన ఆదర్శ ఉపాధ్యాయుడు**
**రాజ్యహింసకు వ్యతిరేకంగా అనేక నిజనిర్ధారణ కమిటీల్లో సేవలు**
**అణగారిన వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటం**







**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, జూన్ 5 (కొత్త స్వరం ప్రతినిధి):**
మానవహక్కుల వేదిక (హెచ్‌ఆర్‌ఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ ఉపాధ్యాయుడు పి. సుబ్బారావు (92) మృతి మానవ హక్కుల ఉద్యమానికి తీరనిలోటని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి, అధికార ప్రతినిధి బుద్ధ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వారు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన సుబ్బారావు జూన్ 4న ఆకస్మికంగా మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైన సుబ్బారావు వృద్ధాప్యంలోనూ పౌర, ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు. విద్యార్థుల్లో సామాజిక స్పృహను పెంపొందించడంతో పాటు శాస్త్రీయ, హేతుబద్ధ ఆలోచనా విధానమే సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని బోధించిన ఆదర్శవంతమైన వ్యక్తిగా ఆయన నిలిచారన్నారు. పౌరహక్కుల సంఘం నుంచి మానవ హక్కుల వేదిక వ్యవస్థాపకుల్లో ఒకరిగా ఎదిగిన సుబ్బారావు, ప్రముఖ మానవహక్కుల నేత బాలగోపాల్‌తో కలిసి రాజ్యహింసకు వ్యతిరేకంగా అనేక నిజనిర్ధారణ కమిటీల్లో పని చేశారని గుర్తు చేశారు. మిర్యాలగూడ కేంద్రంగా పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులు, యువతలో చైతన్యం నింపి ప్రజా ఉద్యమాల వైపు మళ్లించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. దోపిడీ, పీడన, అన్యాయాలను ప్రశ్నించడమే కాకుండా సామాన్య ప్రజలకు న్యాయం జరిగే వరకు రాజీలేని పోరాట స్ఫూర్తితో పనిచేశారని పేర్కొన్నారు. కుల, మతతత్వాలు మానవ మనుగడకు ముప్పుగా భావించేవారని, పర్యావరణం మరియు జీవరాశుల ఉనికిని ప్రమాదంలోకి నెట్టే కార్పొరేట్ విధానాలను తీవ్రంగా విమర్శించేవారని గుర్తుచేశారు. ఇలాంటి విలువలు, వ్యక్తిత్వం కలిగిన సుబ్బారావు జీవితం భావితరాలకు మార్గదర్శకమని షేక్ షావలి, బుద్ధ సత్యనారాయణ పేర్కొన్నారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ వేగవంతం చేయాలి

**హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు, ఫీజు రాయితీల అమలుకు టిడబ్ల్యూజేఎఫ్ డిమాండ్**
**టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ సమావేశం**
**కాప్రాలో జర్నలిస్టుల సమస్యలపై విస్తృత చర్చ**
**ప్రభుత్వ ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి**
**జర్నలిస్టుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్**
**సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కాప్రా, జూన్ 5 (కొత్త స్వరం ప్రతినిధి):**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం కాప్రా సర్కిల్ కమలానగర్ కమ్యూనిటీ భవనంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు ఎస్.కె. సలీమా, గుమ్మడి హరి ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని, హెల్త్ కార్డుల జారీని త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీలకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని సమావేశంలో డిమాండ్ చేశారు. జర్నలిస్టుల దీర్ఘకాలిక ఆకాంక్ష అయిన ఇంటి స్థలాల కేటాయింపుపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఫెడరేషన్ నాయకులు కోరారు. జిల్లాలో వందలాది మంది జర్నలిస్టులు, వారి కుటుంబాల సంక్షేమానికి ఫెడరేషన్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని జిల్లా కార్యదర్శి బానోత్ రవి నాయక్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి రోజారాణి, సింగం రాజు, అంబాల విష్ణు, సత్యనారాయణ, ఉస్సేన్, సహదేవ్, దుర్గాప్రసాద్, మెహన్ రెడ్డి, రజనీకాంత్, అరుణ్ కుమార్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన డిప్యూటీ కమిషనర్ రామలింగం




**యాప్రాల్‌లోని ఫార్చున్ ఎవెన్యూ పార్కులో హరిత కార్యక్రమం**
**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు**



**కొత్తస్వరం మేడ్చల్ మల్కాజ్గిరి, జూన్ 5:**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కీసర సర్కిల్ పరిధిలోని యాప్రాల్ వార్డులో ఉన్న ఫార్చున్ ఎవెన్యూ పార్కులో డిప్యూటీ కమిషనర్ జి. రామలింగం మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో యూబీడీ డీడీ శ్రీధర్ రావు, మేనేజర్ అనిల్ కుమార్, యూసీడీ ప్రాజెక్టు ఆఫీసర్ నిరుపమ, డిప్యూటీ మేనేజర్ దుర్గతో పాటు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**హౌసింగ్, రెవెన్యూ సమస్యల పరిష్కారంపై వినతి**
**ప్రజా సమస్యలపై సత్వర చర్యలకు హామీ**
**సచివాలయంలో మర్యాదపూర్వక భేటీ**



**కాప్రా, జూన్ 5 (కొత్తస్వరం) :**
ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన హౌసింగ్, రెవెన్యూ శాఖల పరిధిలోని పలు అభివృద్ధి, ప్రజా సమస్యల అంశాలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు గృహ వసతి కల్పన, పెండింగ్ హౌసింగ్ సమస్యలు, భూ సంబంధిత అంశాలు, రెవెన్యూ సమస్యలు, ప్రజల నుంచి వచ్చిన వినతులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వినతులను సానుకూలంగా స్వీకరించిన మంత్రి, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

**ఖమ్మం, జూన్ 5 (కొత్తస్వరం):**
పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. దీని కోసం నిర్వహించే వనమోత్సవంలో మొక్కలు నాటి నగరాన్ని పచ్చదనంతో నింపాలన్నారు. నిషేధిత ప్లాస్టిక్ సంచులను వినియోగించవద్దని సూచించారు. వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతపై శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారిణి రాధిక, టీపీబీఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పుప్పాలగూడలో ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్

**అన్యాక్రాంతం కాకుండా కాపాడిన హైడ్రా**

**హైదరాబాద్, జూన్ 5 (కొత్తస్వరం):**
హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ పరిధిలో సుమారు 200 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది. ప్రభుత్వ స్థలం చుట్టూ హైడ్రా సిబ్బంది ఫెన్సింగ్ వేశారు. రూ.30వేల కోట్ల విలువైన భూమిని కాపాడినట్లు హైడ్రా తెలిపింది.పుప్పాలగూడ భూముల్లో చారిత్రక రాతి గుట్టలు ఉన్నాయి. ఈ భూములను గతంలో రాష్ట్ర ప్రభుత్వం హెచఎండీఏకు కేటాయించింది. చారిత్రక గుట్టలను కాపాడాలని కోరుతూ సొసైటీ టు సేవ్ రాక్స్ ప్రతినిధులు దశాబ్దాలుగా పోరాడుతున్నారు. గతంలో హైకోర్టును కూడా ఆశ్రయించారు. రాతి గుట్టలతో పాటు ప్రభుత్వ భూమిని రక్షించాలని ఉన్నత న్యాయస్థానం మున్సిపల్, రెవెన్యూ శాఖలను ఆదేశించింది. హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేయడంలో జాప్యం కావడంతో భూములు కబ్జాకు గురవుతున్నాయి. ఈ విషయాన్ని సొసైటీ టు సేవ్ రాక్స్ ప్రతినిధులు ఇటీవల హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలపై ఆరా తీశారు. ఈ క్రమంలో శుక్రవారం రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి హైడ్రా సిబ్బంది ఫెన్సింగ్ వేశారు.

## తిరుమలలో ఎఐ ఆధారిత సేవలు భేష్

**టిటిడిని అభినందించిన మంత్రి పీయుష్ గోయల్**

**తిరుమల, జూన్ 5 (కొత్తస్వరం):**
తిరుమలలో భక్తుల సౌకర్యార్థం కృత్రిమ మేధ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న తీరు ప్రశంసనీయమని కేంద్రమంత్రి పీయుష్ గోయల్ అన్నారు. శుక్రవారం ఆయన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించగా, తితిదే ఈవో ఎం.రవిచంద్ర శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఆయన ఆలయం ఎదుట మీడియాతో మాట్లాడుతూ, వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ) ద్వారా వసతి గదుల ఆక్యుపెన్సీ వివరాలు, భక్తుల రాకపోకలు, దర్శన క్యూ లైన్లు, లడ్డూ ప్రసాదాల పంపిణీ వంటి అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ కేంద్రం ద్వారా గదుల లభ్యత, వివిధ కంపాa`టంa`మెంట్లలో వేచి ఉన్న భక్తుల సంఖ్య, గంటల వారీగా తిరుమలకు చేరుకుంటున్న భక్తుల వివరాలు, లడ్డూ ప్రసాదాల పంపిణీ సమాచారం తక్షణమే అందుబాటులోకి వస్తోందని తెలిపారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సాంకేతికతను ప్రోత్సహిస్తూ రాష్టా భివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ ప్రాజెక్టుకు సహకరించిన ప్రవాస భారతీయ భక్తులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, కేవలం 100 రోజుల్లోపే ఏఐ ఆధారిత వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చిన తితిదే అధికారులను అభినందించారు. అంతకుముందు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమలలో తన తల్లి పేరిట మొక్క నాటారు.